విడిప్రతిక ౧ అణా

గోలకొండపత్రిక

ప్రతి సోమ, గురువారములందు ప్రకటింపబడును

సం॥ చందా రూ. ౬ — సెప్టెంబరు ౧౦ వ తేది ౧౯౩౬ గురువారము — అర్ధ సం॥ చందా రూ ౩

సంపుటము ౧౧ — తూపుబజారు, హైదరాబాదు - దక్కన్. — సంచిక ౩౬

శా. శ. ౧౮౫౮ = శ్రీధాత సం॥ అధిక భాద్రపద బ॥ ౧౦ గురువారము. = ౧౫ ఆబాన్ ౧౩౪౫ ఫ.

మనరాష్ట్రమున రైతుల ఋణభారము దిన దిన మధికమగుచున్నది. ఈ నాలుగైదు సంవత్సరములనుండి కాలము సకాలముగ లేకుండుటచేతను, ధాన్యపుధరలు పడిపోవుటచేతను, భూమిశిస్తు హెచ్చుటచేతను, రైతులు అధోగతిపాలగుచున్నారు. వారు విద్యావిహీనులగుటచే తమదుస్థితి ప్రభుత్వమువారికి దెలుపజాలకున్నారు. వారిని ఉద్ధరించుటకై ఎవరును పూనుకొనుటలేదు, మంచికాల మెన్నడువచ్చునాయని వారు దురపిల్లుచున్నారు.

మనరాష్ట్రమున రైతుల ఋణభార మెంతకలదో ప్రభుత్వమువారు విచారణగావించి సరియైన లెక్కలు తేల్చలేదు. నాలుగైదు సంవత్సరములక్రితము అర్థశాస్త్రవేత్తలగు కేశవ అయ్యంగారుగారిని రైతుల ఆర్థికస్థితివిచారించుటకై, ప్రభుత్వమువారు నియమించిరి! వారు కొన్ని జిల్లాలలోని కొన్ని గ్రామములస్థితి విచారించి నివేదిక సిద్ధపరచిరి. తత్ఫలితముగా ప్రభుత్వమువారు హెచ్చువడ్డీశాసనమును జారీచేసియున్నారు అయ్యది అందరు రైతుల కన్వయములేదు. ఇందువలన ఆశాసనమువలన గావలసినంత ఫలితము కలుగలేదు. రైతుల ఋణభారము తెలిసికొనవలయునన్న సంఘమును నెలకొల్పి సమగ్రముగ విచారణ గావింపవలసియున్నది. ప్రభుత్వమువారు పంటలు చెడిపోయిన కాలమున కొంత భూమిశిస్తు తగ్గించినంతనే రైతుల ఆర్థికస్థితి బాగుపడజాలదు. వారిని ఎదుర్కొనుచున్న కష్టములన్నియు వారించవలయును.

మనరాష్ట్రమున స్వల్పవడ్డీపై అప్పులుదొరకుటకై ప్రభుత్వమువారిచే సహకార పరపతసంఘములు నెలకొల్పబడినవి. వానియందు రైతులకు స్వల్పవాయిదాలపై అప్పుదొరకుచున్నది. కాని ఈసంఘములయందు అప్పుసంపాదించుట బీదరైతులకు దుర్లభము. ఈసంఘము [illegible] మజేరి యిక్కట్లుపడుటకన్న గ్రామమునందు సాహుకారునొద్దనే కొద్దిగవడ్డీ హెచ్చు విధించినను అప్పుతీయుట లాభదాయకమని తలంపబడుచున్నది. ఈవిషయములను సహకారశాఖయొక్క భాగ్యాధికారియే వెల్లడించియున్నాడు.

సహకార పరపతిసంఘములు వడ్డీ నూటికి ౧ రూపాయి నాలుగణాలు విధించును. సాహుకారి నూటికి ౧ రూపాయిమాత్రమే. సాహుకార్లు విధించువడ్డీ నూటికి ౧-౨ అణాలు మొదలుకొని రెండురూపాయిలవరకు గలదు కాని చాలచోట్ల నూటికి రూపాయిమాత్రమే అమలునందున్నది. రైతులు సాహుకారికి తాము పండించుధాన్యము అప్పుక్రిందికే యివ్వవలయును. ధర సాహుకారుధర అని నిర్ణయింపబడును. ఇది బజారుధరకన్న అయిదురూపాయిలు తక్కువుండును. వడ్లు తీసుకొనునప్పుడు సాహుకారి తరుగులుపోవునని ప్రతిపుట్టికి తూమెడుధాన్యము హెచ్చుగా గొనును.

ధరలు బాగుగనున్నకాలమున సాహుకారులు రైతులకు అడిగినంత అప్పునిచ్చియున్నారు. ఇప్పుడున్నవో పాతబాకీ రాబట్టుకొను ప్రయత్నమేకాని క్రొత్తగా దమ్మిడీయిచ్చుటలేదు. రైతులు కష్టించి పండించుధాన్యములో ముప్పాతికభాగము సాహుకారికి నిచ్చెదరు. తిండికిలేనపుడు మరల సాహుకారివద్దనుండి హెచ్చుధరలకు అప్పుదెచ్చుకొనెదరు, ఈ పద్ధతివలననే రైతులు కోలుకొనుటలేదు.

రైతుల ఋణబాధ

ప్రజల అజ్ఞానము — వారినుద్ధరించువారులేరు

(గంగరాజు రఘునాథరావుగారు)

సి. రాజగోపాలాచారిగారు

[వీరు తిరుచనాపల్లి జిల్లాబోర్డుకు కాంగ్రెసు ప్రతినిధులను నిలబెట్టు విషయములో డా॥ రాజన్ గారు మద్రాసు కాంగ్రెసు సంఘముయొక్క కట్టుబాట్లను ప్రతిక్రమించగా, ఇకనేను కాంగ్రెసునుండి ప్రయోజనమేమి అని విసుగుతో అన్నికాంగ్రెసు సంస్థల సభ్యత్వమునకును, ఎందరు మిత్రులుచెప్పిన వినక రాజీనామాలనిచ్చిరి. కాంగ్రెసు కార్యకారిణీసంఘమునకుగూడ రాజీనామానిచ్చిరి]

రైతుల ఆర్థికస్థితి బాగుపడవలయునన్న ప్రతిగ్రామమున సహకార పరపతిసంఘములు నెలకొల్పవలసియున్నది. ఈసంఘములు సక్రమముగా నిర్వహింపబడుటకు జనసామాన్యమునందు విద్య వ్యాపింపవలసియున్నది. గ్రామములలో విద్యవ్యాపింపనిది యేయుద్యమమైనను అభివృద్ధిపొందజాలదు. ఇందుకుగాను ప్రభుత్వమువారు వెంటనే నిర్బంధ ప్రారంభ విద్యావిధానము అమలులోనికి దేవలసిన అవసరమెంతేనియుగలదు.

సహకార పరపతిసంస్థల స్థాపనచే రైతులకు స్వల్పవాయిదా ఋణములు లభించును, కాని పాతబాకీలు తీర్చుటెట్లు? దీనికై ఋణపరిష్కారసంఘములును, భూమితనఖాబ్యాంకులు స్థాపించవలసియుండును. బ్రిటిషిండియాలో భూమితనఖాబ్యాంకులు స్థాపింపబడినవి. ఈ సందర్భమున చెన్నరాష్ట్రముయొక్క గ్రామాభివృద్ధి నివేదికనుండి కొన్ని అంశములను ఉదహరించుచున్నాను.

“మద్రాసు నగరమునందున్న కేంద్రభూమి తనఖా బ్యాంకుగాక రాష్ట్రములో ప్రాథమిక బ్యాంకులు మొత్తము ౪౦ గలవు. ఈ సంవత్సరము యింకను ౧౪ ప్రాథమిక భూమి తనఖా బ్యాంకుల నెలకొల్పుటకు ప్రభుత్వమువారు నిశ్చయించియున్నారు. ౧౯౩౫ సం॥ అక్టోబరు నెలనుండి రైతులకు అప్పుఇచ్చు శాసనము అమలులోనికి తేబడినది, ఈశాసనమునుసరించి ప్రభుత్వమువారే రైతులకు ఋణమొసగెదరు. ఈచట్టము ననుసరించి చెంగల్పట్టు జిల్లాలోని మధురాంతకం తాలూకాలోను, తూర్పుగోదావరిజిల్లాలోని రామచంద్రాపురము, రాజమండ్రి తాలూకాలలోను, ౧౯౩౬ సం॥ జూలై నెల ౧౫వ తేదివరకు రు. ౧౮౯౦ లక్షలు రైతులకు ఋణమొసగబడినది.”

“ఈసంవత్సరము అప్పులిచ్చుపద్ధతిలో కొన్నిమార్పులు చేయబడినవి. ఈవిధానము భూమి తనఖా బ్యాంకులులేని ప్రదేశములో అమలునందుంచుటకై తీర్మానించబడినది. కృష్ణా, కర్నూలు, అనంతపురము, సేలం, దక్షిణ ఆర్కాటు, తిరుచునాపల్లి, మలబారు, దక్షిణకనరా జిల్లాలో ముందుఅమలులోనికి తేబడును. ఈఅప్పుల విధానము నిర్వహించుటకై ౧౦మంది డిప్యూటీకలెక్టరులును, ౧౦మంది గుమాస్తాలును, ౩౦మంది బంట్రోతులును, నియమించుటకు అంగీకరింపబడినది. దీని వ్యయము రు. ౧,౧౦ లక్షలగును.”

“౧౯౩౬ సంవత్సరము జూలై ౧౫వ తేది వరకు దిగువకార్యము జరిగినది:—

(౧) ౨౬౭౨ అప్పుదరఖాస్తులువచ్చినవి (౨) ప్రారంభవిచారణ గావించి ౭౫౪ దరఖాస్తులు నిరాకరింపబడినవి (౩) ౧౨౩౩ దరఖాస్తుల విచారణ పూర్తిచేయబడినది. (౪) శాసనరీత్యా విచారింపబడిన దరఖాస్తుల మొత్తము ఋణము రు ౬.౩౦ లక్షలు.

ఈసంవత్సర ఆయవ్యయపట్టికయందు ౨౦ లక్షల రూపాయిలు అప్పుగానిచ్చుటకై నిర్ణయింపబడినది. ఇంకను అవసరముండినయడల హెచ్చుమొత్త మంగీకరింపబడును.”

“మద్రాసు ఋణపరిష్కారము గతఏప్రిల్ నెలలో గవర్నరుజనరలుగారి అంగీకారము బడసినది. ఈచట్టము ననుసరించి సాహుకారులతో రాజీచేసుకొని రైతుల ఋణభారము సాధ్యమగునంతవరకు తగ్గించుటకు ప్రయత్నింపబడును. భూమ్యాదాయ శాఖవారు నిబంధనలను తయారుచేయుచున్నారు. ఈనియమావళి ఆమోదించినపిదప ఈచట్టము అమలులోనికి తేబడును.”

పై నివేదికాంశములను పరిశీలించినచో ఆ రాష్ట్రీయ ప్రభుత్వము రైతుల అభివృద్ధికై యేమి చేయుచున్నదో తేటపడగలదు. పంజాబు, సంయుక్తరాష్ట్రము, మధ్య రాష్ట్రములలో పై విధముగనే ఋణపరిష్కారచట్టములు శాసనసభయందు గావించబడినవి. ఇక విదేశములయందు విచారించిన యింకను హెచ్చుసౌకర్యములు చేయబడినట్లు తెలియుచున్నది. చెన్నరాష్ట్ర శాసనసభయందు ప్రజాప్రతినిధులు ప్రతిసంవత్సరములు ౧౧ భూమి తనఖా బ్యాంకులు నెలకొల్పుట చాలతక్కువయనియు, ఈ పద్ధతి దేశాభివృద్ధికరము కాదనియు విమర్శించిరి. అట్టియెడ మనరాష్ట్రపరిస్థితులెంత అధ్వాన్నముగనున్నవో వేరుగవిశదీకరించ నవసరము లేదు. కనుక దయామయులగు మన ప్రభుత్వమువారు దిగువకార్యములు జేయుట ముఖ్యాతిముఖ్యమైయున్నది:—

[౧] రైతులభారము తెలిసికొనుటకై విచారణసంఘము నెలకొల్పుట.

[౨] భూమి తనఖాబ్యాంకుల స్థాపించుట.

[౩] ఋణపరిష్కార చట్టము గావించుట

[౪] కనీసము ప్రతి అయిదుగ్రామములకైనను సహకార పరపతిసంఘముల స్థాపించుట

[౫] రైతులకు అప్పులిచ్చుపద్ధతి

[౬] నిర్బంధ ప్రాథమిక విద్యా విధానము అమలునకు దెచ్చుట.

ఇవిజరుగనిది రైతులు వృద్ధికిరాజాలరు. ఇంతవరకే రక్తమంతయు పీల్చబడినది. ఇకయెముకలు జిక్కినవి. ఇట్టి తరుణమునందుకూడ సహాయము లభించనిచో ప్రాణముకూడ గోలుపోయెదరు. ఈవిషయము ఆంధ్రమహాసభా స్థాయిసంఘము వారు ఆలోచించి ప్రభుత్వమువారిదృష్టికి దెచ్చెదరుగాక!

నిజాంరాష్ట్ర ఆర్థికవృద్ధి ప్రణాళిక

ఎం. జీ. లక్ష్మీనరసుగారు బి. కాం

రాష్ట్రీయ బంగారుగనులు

నిజాంరాష్ట్రము లోని మాస్కిపట్టణమందే యీ కోలారు బంగారుగనులు. ఎందుకన సుమారు ౧౦౦౦౦ సం॥ల క్రిందటే నిజాంరాష్ట్రములో బంగారుగనులు విస్తారముగా పండించు కొలదిదేశములలో [illegible] గా సాగుచుండినవి.

ఆముదము

ఆముదము వలన మనకు ఆరోగ్యము, ధనము కూడ చేకూరుచున్నవి. ఇంజనులకు కందెనగా వాడుటకేది యుపయోగకరమగునట్లు ఇదియే ఉపయోగపడును. ఈనాడు ముఖ్యముగా విమానములకు చాల పనికివచ్చును. మోటారులనాడు [illegible] ప్రసిద్ధిపొందిన [కాస్టర్ ఆయిల్] ఈ ఆముదము నుండియే తయారు చేయబడుచున్నవి. వర్‌మాన్యుఫాక్చరింగ్ ఆను నతడు తన ప్రపంచము మోటారు పోటీలో [illegible] మోటారునకువాడిన నూనె [illegible] ఆముదమును [illegible] నూనెను వాడెను. అమెరికాలో ఉత్తమమైన మోటారునూనె ఆముదము చేతనే తయారు చేయబడుచున్నది.

ఈమధ్య ప్రపంచములోని గొప్పరాజ్యము లు విమానములపోటీ ప్రారంభించినారు. ఇంగ్లాండులో ౧౨ లక్షల సవరలు విమానము [illegible] అమెరికావారు ౬,౦౦౦ క్రొత్తవిమానములు సిద్ధము చేయించుచున్నారు. జపాను ఫ్రాన్సు జర్మనీవారు ఇదేపనిలో అగ్నిమైనారు. ఒకసంవత్సరములో ౩౦-౪౦ వేల క్రొత్తవిమానాలు సిద్ధమగునని అంచనా వేయబడినది. అటుపై మొత్తము ౩౦౦౦౦ విమానములు ప్రపంచములో సిద్ధము గానుండును. [illegible] ముందుముందు ఆముదమునకు అపారముగా [illegible]

హిందూస్థానములో ఇప్పుడు [illegible] లక్షల మోటారులున్నవి. అనగా ప్రతినెలకు ౧ లక్ష గ్యాలనుల [ఆముదపు] కందెన నూనె వాడుచు న్నారన్నమాట.

మనరాష్ట్రము నుండి ప్రతిసంవత్సరము ౧కోటి రూపాయీల విలువగల ఆముదపు గింజలను ఎగుమతిచేయుచున్నాము. మోటారులకు విమానాలకు సిద్ధము చేయుటకై అనుదముతీయు యంత్రములను మనము ఏర్పాటుచేసిన మనకు [illegible] గా దొరకినట్లే. ఒక్కటే దెబ్బతో [illegible] ఉప్పునాయిలో పడును. ఈనమస్యను బాగా ఆలోచించి, వెంటనే ఆచరణలో పెట్టుట చాల అవసరము. ఆముదము నుండి గ్రీసు మున్నగు ఇతరవస్తువులుకూడ సిద్ధము చేయవచ్చును.

చక్కెర

మనము ప్రతిసంవత్సరము ౧ కోటి రూపాయీల విలువగలచక్కెరను తెప్పించుకొనుచున్నాము. బ్రిటిషిండియాలో ప్రతిమనిషి ౨౦ పౌండ్ల చక్కెరను ౨౦ పౌండ్ల బెల్లమును తినుచున్నాడు. మనరాష్ట్రములో ప్రతిమనిషి ౩ పౌండ్ల చక్కెరను ౧౬ పౌండ్ల బెల్లమును తినుచున్నాడు. కావున మనరాష్ట్రములో నిజాంసాగరు వంటి కాలువక్రింద అపారముగా చెరుకుపండించి చక్కెర తయారు చేయు అవకాశములు కలవు.

కాగితము

మన రాష్ట్రములో వెదురు అడవులు విశేషముగా నున్నవి. మనదేశపు వెదురు కాగితమునకు చాల అనుకూలమైనట్టిది. మనరాష్ట్రములో ఏటేటా [illegible] లక్షల రూపాయల కాగితము ఖర్చు అగుచున్నది. మనరాష్ట్రములో కాగితము పరిశ్రమ వ్యాపారవృద్ధిముగా జరుపబడుచున్న యెడల దానినుండి సంపదిలాభము తీయుటయేకాక అనేక విద్యావంతులకు జీవనము కల్పించిన వారమగుదుము.

తోళ్లు

మనరాష్ట్రమునుండి ఏటేట ౩౦-౪౦ లక్షల రూపాయల విలువగల తోళ్లను ఎగుమతిచేసి వాటిలో [illegible] లక్షల బూట్లను తెప్పించుకొనుచున్నాము. [illegible] చిన్న రాష్ట్రముకూడా తోళ్లపరిశ్రమనుండి అపారముగు లాభము గడించగా మనము ఇంకెంత యీ వృద్ధి చేయగలుగుదుము.

వ్యవసాయాభివృద్ధి

మనము పండించుపంటల లెక్కలుచూచిన మనపంట చాలకొద్దిపాటిదే అని తెలియగలదు. వానలో ముఖ్యమైన పంట వరి అటుఉండియు మనమేటేట ౧ కోటి రూపాయల విలువగల బియ్యమును దిగుమతి చేసుకొనుచున్నాము. మన గ్రామజన జీవితములో ముఖ్యలోపము లేమన—

ఎక్కువ జనసమ్మర్దము చిన్నచిన్న పొలములు, అదికాలపు వ్యవసాయపద్ధతులు ఎరువు వ్యవసాయమునకు, నీటిపరమయములు సరిగా లేకపోవుట, వ్యవసాయాభివృద్ధికి పెట్టుబడి లేకపోవుట, వ్యవసాయమున ఉపాంగములగు పరిశ్రమలు లేకపోవుట, రైతులు అప్పులపాలై నాశనమగుట, సర్వవ్యాపకమగు అవిద్యాంధకారము, చెప్పరాని బీదరికము-ఇవి మనల వృద్ధికి రాకుండునట్లు చేసినవి.

సహకారపద్ధతిపై సేద్యము చేసిన ప్రభుత్వమువారు అప్పులను తక్కువ చేయుటకు,మద్రాసు, మైసూరు, భావనగరు తిరువాన్కూరులలో చేసినట్లు ఏర్పాటుచేసి భావనగరు తిరువాన్కూరులలో చేసినట్లు ఏర్పాట్లు చేసి గ్రామపు పద్ధ [illegible] పద్ధతి అవలంబించిన ఈలోపములు విశేషముగా మాసిపోవును.

—ముత్యాల ఇండస్ట్రీస్.

[౧౨ వ పేజీ తరువాయి]

కారణముకలిగియుండును ఈసంఘములు ఆయా ప్రాంతములలోని జనుల జీవనస్థితులకు అనుగుణముగు విద్యావిధానములను నిర్ణయించుటకు అధికారము కలిగియుండును.

ఈవిద్యాశాసనము చాల జాగ్రత్తగ నిర్మించబడినది. [illegible] డిసంఘములు తొందరపడి ఇష్టము వచ్చినట్లు చేయకుండ కట్టుదిట్టములు ఈ చట్టములో గలవు.

ఈశాసనమును ఆమోదించినచో సంస్థానములో అభివృద్ధి చాలవేగముగ జరుగగలదు. ఇతరస్థలములలో ఇట్టి శాసనములు చేసియుండుటచే, ఈనిర్బంధవిద్యను స్థానిక శాసనపద్ధతులు సులువుగా అమోదించుటకగలదని మామక సాయక్ గారు తలంచుచున్నారు.

బరోడా చట్టము

అక్బర్ ఆలీఖాన్, కార్టేరు (శాసన సభా సభ్యుడు)గారును ఒక నిర్బంధోచిత ప్రాథమిక విద్యాశాసనమును ప్రభుత్వాంగీకారమునకై పంపినట్లు తెలియుచున్నది ఈబిండు చిత్తుప్రటములను ౧౯౨౩వ సంవత్సరపు బొంబాయిప్రాథమిక విద్యాశాసనమును బట్టియు, ఇతరప్రాంతములలో చేయబడిన అట్టి శాసనములను బట్టియు నిర్మించబడినవి.

—హై. బులెటిన్

సహారా ఎక్ స్ట్రా

SAHARA

[illegible] BLADE

శుభ్రమైన సన్నని క్షౌరముకొరకు సహారా ఎక్ స్ట్రా బ్లేడును వాడుడు.

౫ బ్లేడ్లు గల పాకెట్ వెల ౩ అణాలు

పోస్టుబాక్సు నెం. 154. బొంబాయి.

లివరు అండ్ స్ప్లీను వ్యాధులకు

లివర్ క్యూర్

వాడుడు. ఇది అమోఘమైన చికిత్స.

డాక్టరు జమ్మి వెంకటరమణయ్య

లివర్ అండ్ స్ప్లీన్ స్పెషలిస్టు,

మైలాపూరు, మద్రాసు

ఏజంట్లు

డి. జె. పరెక్ & కో,

సెకందరాబాదు.

కామినియా సాండల్ సోప్ రిజిష్టర్డు

హిందూదేశమునకు ఆదర్శప్రాయమైనసబ్బు. మిక్కిలి కోమలమైన చర్మమును ఉష్ణదేశముయొక్క వాతావరణమునుండి రక్షించుటయేగాక చర్మమును సంపూర్ణముగ శుభ్రపరచి ఉల్లాసకరమైనట్టియు, కోమలమైనట్టియు గంధపుచెక్కయొక్క సువాసనకుమిళ్ళను. వెల ౩ బిళ్లలుగలపెట్టె 1౯ అణాలు 14. ఖర్చులు వేరు.

అమృతాంజన్ నైపనె సాల్వ్ (రిజిష్టర్డు)

జలుబును, మెహావాతనొప్పులను

తప్పకకుదుర్చు ఔషధము

జలుబును ఎప్పుడును నిర్లక్ష్యముచేయకూడదు. సువాసనగల [illegible] మెడకు, రొమ్మునకు, భుజములకును మర్దించినయెడల తప్పక ఉపశమనము కలుగును. ఆరంభదశలో ముక్కుమీదకొంతపూసి పరిశుభ్రపరుచు దీనివాసనను చూడవలెను. మేహావాతనొప్పి నివారించుటకై నొప్పులున్నచోట మర్దించినయెడల సైప్రస్ సాల్వ్ చిన్న చిన్న రంధ్రములద్వారలోపలప్రవేశించినంతనే నొప్పిని, పట్టునుతగ్గించును.

ఎల్లచోట్లలో దొరకును—వెల బుడ్డి 1కి రు. 1-0-0. వి.పి. ఖర్చులు వేరు. 3 బుడ్లకు రు. 2-8-0

2 అణాలు పోస్టుబిళ్లలుపంపినచో శాంపిలు ఉచితముగాపంపబడును.

సోలవజెంట్లు:—దిఆంగ్లో యిండియన్ డ్రగ్ అండ్ కెమికల్ కంపెని, బొంబాయి 2.

మున్నాలాల్, ఓంకారమల్, బ్యాంకర్సు

స్టేషన్‌రోడ్డు (నిజామతు దవాఖాన ఎదుట)

ఫోను నంబరు ౧౩౨

మా బ్యాంకు వడ్డీరేట్లు

౧. సేవింగ్సు బ్యాంకులో నూటికి సంవత్సరమునకు రు ౪ ల చొప్పున (ప్రతిరోజు నిలువందు మొత్తముపై)

౨. కరెంటు అకౌంటు నూటికి సంవత్సరమునకు రు౹౹ ౩ల చొప్పున (ప్రతిరోజు నిలువయుండు మొత్తముపై)

౩. ఫిక్సెడు డిపాజిటు సంవత్సరమునకు రు ౫ ల ప్రకారము, ఆరు నెలలకు

౪. ఫిక్సెడు డిపాజిటు సంవత్సరమునకు రు౬ల ప్రకారము సంవత్సరమునకు

[illegible]

ఈరోజే వివరములకు వ్రాసి తెలిసికొనుడు.

గ్రామ సమాచారములు

హైద్రాబాజిల్లాలో చెరకు పంట

హైద్రాబాజిల్లాలో ౧౮ సంవత్సరము ఇర్వదియొక్క రైతులు చెరకును వేసినారు. తరువాత ఈ సంవత్సరము మ. రా. శ్రీ గోపాలంగారు అసిస్టెంటు సాహెబ్ గారియొక్కయు, మ. రా. శ్రీ యల్. యల్. రెడ్డి మెహతిమామ సాహెబ్ గారి యొక్కయు ప్రోత్సాహమువలన మరికొందరు రైతులు షుమారు ౨౦౦ ఎకరములవరకు చెరకును వేసినారు. ఈ చెరకుపంట చాలా వ్యయప్రయాసలతో కూడి యుండుటచేతను తగినపెట్టుబడితో వ్యవసాయమును సాగించుటకు తగిన సాధన సంపత్తిగాని, ధనసౌకర్యముగాని లేకుంటచే వ్యవసాయశాఖాధికారులు భూములను బలము చేయుటకు ముఖ్యావసరమగు ఆముదపు పిండి మొదలగు ఎరువు పదార్థములను, ఖర్చుల నిమిత్తము తక్కావి రకములనయిచ్చి రైతులకు సాయము చేసినారు. దేశవాళి చెరకు విస్తార వ్యయప్రయాసలతో కూడియుండుటచే కోయంబుత్తూరు కళాశాల పరిశోధకులచే కనుగొనబడిన నూతనరకపు చెరకును ఎక్కువ వేయించినారు. ఈ క్రొత్తరకము చెరకుతోటలకు విస్తారము జలాధారమవసరము లేదు. ఫాటుకట్టోడసె మొక్క మొలచి కొంచెము పెరుగువరకు రెండుమూడు పర్యాయములు నీళ్లుపెట్టిన చాలును. తరువాత వర్షాధారము వలననే తోట పెరుగును. దీనికి దేశవాళి చెరకువలె వెదురుగడల ప్రాతి అవసరములేదు. ఆకు చుట్టుట యవసరము లేదు. రెండుమూడు పర్యాయములుదున్ని కలుపుతీసిన త్వరలో పైరు పెరిగి సంవత్సరమునకే తోట ఫలితమునకు వచ్చును. కానియిప్పటి రైతులకీ పంట నూతనమగుటచే ఏ తరుణమునకేమి చేసిన తోట బాగుగా పెరుగునో తెలియక తికమకలు పడుచున్నారు. సక్రమమైన పద్ధతితో సకాలమునకు చేయవలసినపని చేయకొంటచే పంటలు చాలా చెడిపోవుచున్నవి. సకాలములో విత్తనములు వేయక పోవుటచేత పూర్తిగా మొలవక కొన్నిచేలు ఎరువునుతూచి తూకము ప్రకారము వేయుటచే పొలమునందంతటను సమముగా కలువకపోవుటచే తెగులు తెరపగా మొలచి కొన్నిచోట్ల ఆసలేలేకను. కొన్నిచోట్ల చాలాఒత్తుగను మొలచి కొన్నిచేలు పాడైనవి. బాగుగా మొలచిన చేలు కొన్ని పురుగుపడి రెడ్ రాట్ (Rad Rot) అనువ్యాధిచే పాడైనవి. ఇట్టిదుస్థితిలోనున్న రైతుదుఃఖము వోర్చువారుగాని కష్టముల తీర్చువారుగాని ఎవ్వరునుకనబడుటలేదు. ఈవిషయమున రైతులు అసిస్టెంట్ సాహెబ్ గారి యొక్కయు, వ్యవసాయ శాఖాధికారిగారి యొక్కయు ప్రశంసార్హమగు సానుభూతిని బడయగలిగినప్పటికిని ఇచ్చటి మాండలిక వ్యవసాయశాఖాధికారి సహాయము దుర్లభమగుచున్నది. వీరు తమ స్థానిక కార్యాలయమును (Headquarters) వదలి దూరాకువచ్చినను మాటూరు పోవునంతదనక కాని యింత కెక్కుడు దూరముపోరు. అట్లుగాక వీరు రైతుశ్రేయాభిలాషులై పల్లెటూళ్లకుపోయి భూములను పరిశీలించి రైతులకు తగినసలహాలిచ్చి వాటిద్వారా భూముల పైవచ్చురాబడిని వృద్ధి చేసేటందుకుగాని డైరెక్టరుగారు మంజూరుచేసిన ఆముదపుపిండి వగైరా ఎరువు పదార్థము తక్కావీరకములను రైతులకు సకాలమునకందజేయుటగాని తరుణములో చేయవలసినపనితోచక తికమకలు పడుచున్న రైతునకు బాసటయైయుండి తనయమూల్యమగు సలహాలచే వారు సక్రమ పద్ధతిని సాగుచేయునటుల ప్రోత్సాహ పరుచుటగాని, జరిగియుండినచో ప్రస్తుతదుస్థితి కలుగకపోయి యుండును.

కాని రైతులకష్టము లింకను ముందే ఎక్కువగానున్నవని తోచుచున్నది. చెరకును పండించుటతోనే రైతులపని దీరిపోలేదు. దానిని గానుగాడించి బెల్లమువండవలెను. ఈ బెల్లమును వంటకుతగిన పరికరములుగావలెను. బెల్లమును వంటపాకము తెలిసియుండవలెను. లేనిచో సంవత్సరము పొడుగునను చేసినకష్టము వృథాయైపోవును. చెరకు తక్కువగా అమ్మి తీసుకట్టి రైతులు తినుటకు అండి కట్టుటకుబట్టలేక అల్లాడిపోవలసివచ్చును. కనుక నిట్టిదుస్థితికలుగకముందే పూర్వమే వ్యవసాయశాఖోద్యోగులు తీవ్రముగా పనిచేసి ఎప్పటికప్పుడు రైతులకు సుబోధకమగు రీతితో తమ పరిశోధనా ఫలితముల తెలియజేయుచు రైతుల కృతజ్ఞతకు పాత్రులగుదురుగాకయని ప్రార్థించుచున్నాము.

ఇట్లు ఒక రైతు

నిరుద్యోగ పరిష్కారమునకు తప్పుత్రోవ

గ్రామములలో చదువుకొన్నవారలకు ఉద్యోగము

శ్రీయుత శివస్వామిగారి ఉపన్యాసము

[విలేఖరి]

హనుమకొండ 3-౯-౧౯౩౬. —

ఇక్కడి ఉస్మానియా ఇంటరుమీడియటు కళాశాలలో విద్యాశాఖాధ్యక్షులయిన మౌల్వీ ఖాన్ ఫజల్ మహమ్మద్ ఖాన్ యం. ఏ. గారి యధ్యక్షతక్రింద కళాశాలా విద్యార్థిసంఘము వారి పక్షమున సర్వెంట్సు ఆఫ్ ఇండియా సంఘమునకుజెందిన శ్రీయుత శివస్వామిగారిచే నొక యుపన్యాసమిచ్చుట కేర్పాటుచేయబడినది. వారు గ్రామోద్ధరణ విషయమునుగురించి గంభీరముగా నుపన్యసించినారు.

గ్రామోద్ధరణలో ఇప్పుడుమన నెదుర్కొను కొన్ని సమస్యలున్నవనిరి. అందులో ఒకటి నిరుద్యోగసమస్య. నెదుర్కొనుటకు కళాశాలా విద్యార్థులు తమచదువు పూర్తిచేసినతరువాత, గ్రామములకుపోయి అక్కడ వైద్యము మొదలగు కృత్యములలో పాల్గొనుట ఒక ఉపాయమని కొందరు చెప్పుచున్నారు. కాని ఆగ్రామప్రజలలోనే నిరుద్యోగసమస్యఒకటి తీవ్రముగానుండగా వీరొకరిని పట్టణమునుంచిపంపించి వారి నిరుద్యోగసమస్యను మరింత క్లిష్టపరచుటవలన ఆసమస్య పరిష్కారము కాదనిరి.

ఎన్నాళ్ళో తమతోబాటు సమయములో గ్రామజనులకు ఆరోగ్యమునకు సంబంధించిన విషయముల [భోజనము వగైరాల]ను గురించియు ఉత్తమములయిన క్రొత్తపద్ధతుల నవలంబించి సేద్యము చేయునట్లును బోధచేసి, విదేశీయులపోటీకివారు నిలుచునట్లు చేయవలయునని యు చెప్పిరి.

రెండవది సాంఘికవిషయము. విద్యార్థులు తాము స్కూళ్లలో చదువుకొనినభావములు ఆచరణలో పెట్టవలెననిరి. పల్లెలలోనివిషయము గృహములందు ఆరోగ్యశాస్త్రము సాగముగా పరిశుభ్రతను కాపాడుకొంటూ వచ్చుటలో ఎక్కువ ధనమును వ్యయముచేయుచు మతవిషయములలో మితవ్యయము చేయునట్లుగ చేయ నుద్బోధించిరి.

మరియొక ముఖ్యవిషయము ఏమనగా ప్రజలలో అవిద్యవ్యాపించి యున్నంతకాలము ఎటువంటి ప్రభుత్వమైనను తమప్రభుత్వసేవకుల అక్రమచర్యలను సక్రమచర్యలనుగా చేయజాలదనియు లంచగొండితనమునకు ఉద్యోగస్థులేగాక ప్రజలుకూడ కొంతకారణమగుచున్నారనియు కనుక ప్రజలు తమకష్టములను నిర్భయంగా వెల్లడిచేసికొను శక్తి వారికి గలిగియుండునట్లుచేసినగాని గ్రామపునరుద్ధారణ కార్యము పూర్తికాదనియు గంభీరముగా నుపన్యసించినారు.

తరువాత అధ్యక్షులు ఉపన్యాసకులను కొనియాడి, విద్యార్థులనుద్దేశించి మీరుద్యోగస్థులయినప్పుడు లంచగొండితనమునకు ప్రతిబాధ్యులగుదురుగాన మీరలందరు గ్రహింప

దేవుని ఉత్సవమునకై దెబ్బలాట

[విలేఖరి]

అనుమకొండ, నిజాంరాష్ట్రంయొక్క ఆంధ్రులందరికి కేంద్రస్థానమని అందరికి తెలిసిన విషయమే. ఇక్కడ, బందోబస్తుమహాకొన్నాను ప్పుడు ప్రారంభింపబడిన "గజాననఉత్సవము" నిరటి సంవత్సరంవరకు నిరాఘాటంగా జరుగుతూవచ్చింది. బందోబస్తుశాఖ ఒల్లూమారినప్పటినుండి ఇక్కడ, మహారాష్ట్రుల సంఖ్య సన్నగిల్లింది వారితోపాటు, దానివైభవమునూకూడా తీసికొనిపెళ్లారు. ఇప్పుడిది స్థానికులసహాయముచే సాగుచున్నది. విద్యార్థులు దీనియందు. తగు పాలుతీసికొనుటకై ప్రతిసంవత్సరము తంటాలుపడుతావేఉన్నారు. ఈ కార్యార్థమై ప్రతిసంవత్సరము సర్కారునుండి అనుజ్ఞపొందవలసి ఉంటూఉన్నది ఇదిచాలా బాధాకరమైయున్నది. ఇదొక భగవత్కార్యము. దీనికేఅణువు మాత్రం రాజకీయములుమరియు తదితరమతములయొక్క విషయములతో సంబంధములేదు గాలికిపోవుకంపను నెత్తినగొట్టుకొన్నట్లు ఎట్టి సంబంధములేని విషయములో ఏదోఒక విధముగా జోక్యంకలిగించు కుంటున్నారు. అనుమకొండ మహమ్మదీయులు కొందరు విసర్జనదినమున, ఊరేగింపు హనుమకొండ బ్రాహ్మణవీధినుండి బయలుదేరి హైస్కూలుమీదుగా, కాలేజి దెగ్గరనున్న దర్గాముందుగావెళ్లుచూ, దవాఖానాయొద్దనుండి లష్కరుబజారు ప్రవేశించును. తరువాత కిషన్‌పూరామీదుగా బొమ్మస ముద్రమునకు విసర్జనకైవెళ్లును. యీమార్గములో యిన్నిసంవత్సరములనుండిలేని, నూతనతగవొకటి నిరుటినుండి ఆరంభమైంది. ఇదిక్రొత్త ఉత్సవము, దీనిమార్గం క్రొత్తదని పేరు పెంటివాదనచేశారు. గొర్రెదాటుమాదిరిగా అవునంటే అవునన్నారు. అదుగో తోకంటే యిదిగో పులి అన్నారు. కార్యాయి తహశీలునుండి, తాలుక్దారికి, తెంపులేకుండా తిరుగుతూఉన్నది. ఇంతకు తాలుక్దారుగారు, దీనినిదయచేసి ధర్మంగాపరీక్ష చేస్తారని నమ్ముతాను. ఇదినూతనమైంది, పురాతనమైంది యిన్నిసంవత్సరముల యిజాజతు నామాలే నిరూపించును. దరిద్రునితలకడుగబోతే వడగండ్లవాననట్లు ఇదొకటేఇబ్బంది కాదు. భజన, దర్గాముందర చేయవద్దని బెదరిస్తారు. యిజాజతుయివ్వడమేకాక, వినాయకునికి తెచ్చిపెట్టిన విపత్తులను తొలగిస్తారని తాలుక్దారుగారినే కాక, మహాకమే ఉమూరేమజహబీ"తో మనవిచేసుకుంటూ విరమిస్తాను.

మితవాద్యముల తగవు పోలీసులచే తప్పించబడుట

[విలేఖరి]

పులిమామిడి: ౨౫-౧౧-౪౫ఫ.

మహబూబునగరంగల్లాలో వఖ్ఫ్ తాలూకాలోచేరిన ఈగ్రామమునకు కొద్దిదూరమున రామలింగేశ్వర పర్వతమనుఅను వకగుట్టగలదు. ఆగుట్టపైచూడదగిన శ్రీరామలింగేశ్వర దేవాలయమున్ను మరిదొకకోనేరునుగలదు. ఇవిగాక రెండు గొప్పగుహలుగలవు, పైజెప్పిన దేవాయలమందు ప్రతిసంవత్సరము శ్రావణ బహుళమందు కడ సోమవారము శ్రీరామలింగేశ్వర జాతర జరుపబడును. ఇదిగాక గ్రామమందు ఒక బసవేశ్వర దేవాలయముగలదు ఆ దేవాలయమునకు సమీపమునసే ఒక తురకల జుమ్మామస్జిదు గల

దు. ప్రతిసంవత్సరము యీదేవాలయమందు శ్రీరామలింగేశ్వర సేవాఉత్సవములు జరుగునపుడు వాద్యవిషయమందు మతీవదికోలలు అడునప్పుడు తురకలకు హిందువులకును లేనిపోనికలహములు జరుగుచుండెను. ఈసంవత్సరము ఆదేరీతిగా కలహముజరుగు సందర్భము కలుగగా పోలీసు రక్షకశాఖవారు వచ్చి వారలకువీరలకు తగినయేర్పాట్లు చేసి కలహము కలుగకుండునట్లు చేసి యిరువురకు హితము కలుగజేసిరి. ఇట్లు చేసినందులకు అందరును సంతోషముగలవారై సర్కారువారియెడ కృతజ్ఞులగుచున్నారు. ఇదేరీతిగా ప్రతిసంవత్సరము జరుగవలయునని యిక్కడి పురజనుల అభిలాష.

వచ్చునవికొన కూడదని చెప్పిరి. తర్వాత కళాశాల ప్రిన్సిపాలుగారు అధ్యక్షులను ఉపన్యాసకులను తమ కృతజ్ఞతావందనము లర్పించిరి.

ఉపన్యాసానంతరము ఉపన్యాసకులయొక్కయు, డైరెక్టరుగారియొక్కయు గౌరవార్థము టీపార్టీ చేయబడినది.

భూసిక్షేపముదొరకుట

(స్వ. వి.)

కొంకరంపేట ౨౩-౧౧-౪౫ ఫ.

ఈయూర సుమారు వారముకిందట కోయిలకొండ నరసింగమను పతడు పురాతనగృహమును పునర్నిర్మాణము గావించుచుండ కొంతధనము దొరికినదట. అధికారులు పంచునామా చేసుకొనినారు.

ప్రాణాపాయము

ఈ నెల ౨౧ తేదీసాయంత్రము ౪ గంటల సమయమున ఎనిమిదివత్సరముల వయస్సుగల విద్యార్థి సత్తెయ్య యను పిల్లవాడు చెట్టుపైనుండి క్రిందపడెను రెండుదినములవరకుపచార మొనర్చినను మలమూత్రములు అరికట్టియుండి స్పృహతప్పి ప్రమాదస్థితిలో నుండుటచే హైద్రాబాదు అఫ్జలుగంజ్ దవాఖానాకు మోటరుపైతీసుకొనిపోయిరి పిల్లవానిబడివిద్యార్థులు అందరు మోటరువరకు వైద్యప్రార్థన చేయుచు అనుగమించిరి.

అతిసుందరమైన వస్త్రములు

మేము క్రొత్తగా తెప్పించిన

1 యిఙ్గ్లీషు. బెల్జియం, జపాను ట్వీడ్లు అందరికి యిష్టమైన అన్ని రకములు.
2 నాణ్యమైన శిల్కుషర్టింగులు
3 అద్దకము క్రేప్ జార్జెట్
4 క్రొత్తరకములు బనారసుచీరెలు.

యితరత్ర కొనుటకు ముందుగానచ్చి మాయొద్ద నిలవవున్న మాలుచూడుడు.

జి. మల్లయ్య ఎ. పెంటోజి

రఘునాథమల్ పత్తర్‌గట్టి.

మాధ్యమిక పాఠశాల ప్రారంభోత్సవము

బోధన్ ౨౦ నెలరు

నిజామాబాద జిల్లాలో చేరిన బోధన్ గ్రామములో నూతనముగా మాధ్యమిక పాఠశాల ఏర్పడినందున విద్యాశాఖయొక్క మెదకుసదరు నాజిమ్ హాతమీంఅగు మౌల్వీ మహమ్మదు సైఫుద్దీన్‌గారి అధ్యక్షతన ప్రారంభోత్సవము మహావైభవముగా జరిగినది. సభామంటపము పలువిధములగు రంగుపతాకములచే అలంకరింపబడెను. నిజామాబాదుమండలాధిపతియగు మౌల్వీ ఖాజీ జైనలాబుద్దీన్‌గారును, యింకాతదితర ప్రభుత్వోద్యోగులును సభలో పాలుగొనిరి. సదరు నెలహాతమీంగారు మంటపములో ప్రవేశించగనే స్వచ్ఛందభటవర్గము వారిచే ఆహ్వానింపబడిరి. తరువాతఫోటోతీసుకొనబడెను. పిదపపిన్నవయస్కులగుబాలురచేఉర్దూ, ఆంగ్లేయ, మహారాష్ట్రమరియు తెలుగుభాషలలో వ్యాకమధురస్వరముతో గీతములపాడిరి. మహమ్మదుయూనసు అను నాలుగవతరగతివిద్యార్థి సభప్రారంభమునఉపన్యసించెను. కవీశ్వరులు కొన్నిగీతములువినిపించిరి. ప్రధానోపాధ్యాయుడగుమౌల్వీ మహమ్మదుఅబ్దుల్ హాసిం ఎం.ఏ.బి టి గారును తాలూకొటధికారిగారును బోధన్ న్యాయవాదియగు మౌల్వీబదురుద్దీన్‌గారుఉపన్యసించిరి

బోధన్ గ్రామ రైతులపక్షమున మౌల్వీమహమూదు బేగుగారు సన్మానపత్రము పెట్టుకొనిరి. బీదవిద్యార్థులకు బట్టలు,పెన్సిళ్లు, పలకలు కాపీలు మొదలగునవిబహుమానము గా పంచిపెట్టిరి. సభముగిసినతదనంతరము రాత్రిలకు హిందూమహమ్మదీయసోదరులు ౧౫౦కంటెఎక్కువమంది సహపంక్తి భోజనము గావించిరి. భోజనానంతరము సభముగిసెను. మాస్టరు మాధవక్రిష్ణగారు సంగీతము పాడిరి.

చందాదారులకు

తమ ఉత్తర ప్రత్యుత్తరములలో ఖాతానంబరు తెలుపవలెను. లేదేని జవాబు ఇవ్వబడదు. తమ లేఖలు మేనేజరు పేర వ్రాయవలెను.

గోలకొండ కవులసంచిక

చందాదారులకు	వెల	రు	౧-౦-౦
ఇతరులకు	,,	,,	౨-౦-౦

స్థానిక వార్తలు

వేములవాడ అస్పృశ్యుల విజ్ఞప్తి

హైదరాబాదు సెప్టెంబరు ౧౧


మహారాజా సర్ కిషన్ ప్రసాదు బహద్దురు గారి యొక్క జాగీరులోని గ్రామమగు సిరిసిల్ల తాలూకా అవరణలోనున్న వేములవాడ అను గ్రామము అస్పృశ్యులు మహారాజా బహద్దురు గారి సముఖమున ఈ క్రిందిసారాంశముగల విజ్ఞప్తిని పెట్టుకొనినట్లు తెలియుచున్నది

"వేములవాడ గ్రామములో ప్రతివత్సరము అస్పృశ్యుల ఆధ్వర్యమున ఉత్సవములు జరుగుచుండెడివి. అట్టి ఉత్సవములలో లభించు లక్ష్యము మా జీవితము వెళ్లబుచ్చుకొనుచుంటిమి కాని సుమారు ౫-౬ సంవత్సరముల నుండి ఈ గ్రామము బ్రాహ్మణులును గుత్తేదారులును మమ్ముల నీచులుగా భావించి మందిరములో కైరాని చ్వేష మేము మాని తాతలకాలము నుండి వృత్తిగా గడుపుకొనుచున్న దానిని అవలంభించి మమ్ముల బాధలపాలొనర్చిరి. కావున అబ్రాహ్మణులుగాని గుత్తేదారులుగాని మాకు రావలసిన కట్నములలో లోక్యము కలిగించుకొని దబ్బును వసూలు చేయకుండునట్లు ఆజ్ఞాపింపవలసినదిగా మిక్కిలి కృతజ్ఞులము.

రాయబహద్దర్ సేటు శ్రీకిషన్ గారి ఆగమనము

(విశేషకరి)

సికింద్రాబాదు ౨౯-౮-౩౫



సికింద్రాబాదు కంటోన్మెంటు సభ్యులు, కాంగ్రెసు డైరెక్టరులును, దానపరులు ఆనేక పుణ్య కార్యములలో ప్రఖ్యాతిగాంచిన వారునగు మార్వాడీ వంశతిలకులగు రాయబహద్దరు సేటు శ్రీకిషన్ శుకదేవుగారు జగన్నాథము తిరుపతి మొదలగు యాత్రలు సేవించి బెజవాడనుండి నేటియుదయము బయలుదేరి శ్రీవారిరాకకు యెదురుచూచుచున్న కందకొలది జనులు హిందూ మహమ్మదీయులును, ప్రభుత్వోద్యోగులును పుష్పమాలలు చేబూని నిరీక్షించుచుండగ రైలుబండి ౩ గంటలకు సికింద్రాబాదు స్టేషనులో అగగానే కొందరు తరగతి పెట్టెలోనున్న సేటుగారిని జనులెల్లరు పుష్పమాలాలంకృతునిగాజేసి వందనములొసంగిరి. అనంతరము సేటుగారు జనులెల్లరకు వందనమిడి, స్వగృహము చేరుకొనిరి. సేటుగారి పుణ్యకార్యములు తీర్థయాత్రలయందుకలిగి పెద్దలయందు భక్తిగలిగి యెల్లరిచే మెప్పు బడయుచున్నారు.

పదవ టప్పాఖానా బంట్రోతు పలాయనము

హైదరాబాదు సెప్టెంబరు ౧౧

అబ్దుల్ రహీం అను పదవ టప్పాఖానాలోని బంట్రోతు [ఖుసాకఖానా] రూ ౪౦ లు [illegible] [illegible] [illegible]

మాంగ్టన్ గారు

సుప్రసిద్ధ బారిష్టరు మరియు లాయరు యగు మిస్టరు మాంగ్టన్ గారు ఇంగ్లండు నుండి ౧౧ సెప్టెంబరు యుదయము రైలులో హైదరాబాదు విచ్చేసిరి

మాంగ్టన్ గారికి అతిధ్యగృహమున ౧౧ సెప్టెంబరు విందొసగబడెను. ఈవిందులో నవాబు హైదరునవాజుజంగు బహద్దరు మిస్టరు గ్రాకోఫర్ నవాబు మెహిదియారుజంగు బహద్దురు నవాబు హాసన్ నవాజుజంగు బహద్దురు మరియు మౌల్వీ మీర్జా అలీయార్ ఖాన్ గార్లు పాల్గొనిరి

మాంగ్టన్ గారికి యువరాజు గారు తమభవనము "బెల్లావిస్టా"లో గొప్పవిందొసగిరి. ఆర్థికమంత్రియగు సర్ రిచర్డు చెనవిక్స్ ట్రెంచ్ నవాబు సర్ అక్బరునవాజుజంగు బహద్దరు మొదలగువారు కూడా పాల్గొనిరి

నిర్మాణశాఖమంత్రియగు రాజా రాజ్యవంతు రాజాన్గా రాజబహద్దరుగారు పాలీబండలో ని తమదేవుడీలో హైదరాగారికి తేనీటివిందొసగిరి ఆర్థికమంత్రిగారును మరియు నవాబు మెహిదియార్ జంగు బహద్దరుగారు కూడా పాల్గొనిరి

మాంగ్టన్ గారును హైదరిగారును హైదరాబాదు ఫెడరేషనులో చేరువిషయము మాట్లాడుటకై సిమ్లాకు వెళ్లియున్నారు

యువరాజుగారు త్రోవలోచూచిన ఫకీరును ఇంటికి పిలుచుట

యువరాజుగారు మకరంజా జన్మదినము నాటి సైకిలుపోలోటోర్న మెంటునకు వెళ్లి తిరిగి గృహమునకు విజయము చేయుచుండగా దారిలో నొకవృద్ధఫకీరు (అహమదాబాదు వాస్తవ్యుడై యుండును) ఏదియో గీతమును పాడుచుండుటగని యువరాజుగారు ఫకీరును దయతో ఒంట్రోతు సహాయమున "బెల్లావిస్టా" [తమనివాసస్థానము]కు తీసుకొనివచ్చుటకు ఆజ్ఞాపించిరి

క్రొత్తదొంగలు

హైదరాబాదు సెప్టెంబరు ౧౧ —

చిన్నటికోజ నారాయణగూడెం [హైదరాబాదు]లో ఒకడు ఇంటిపైచట్టి [బెదరించునది] అలికించుచుండగా పట్టుబడెను. సికింద్రాబాదులో కూడా కొంతమంది పట్టుబడినట్లు తెలియుచున్నది

బాలాపోట్లలో బెంగాలిబాబు పత్రమునవ్రాయుచున్న కొందరిని పట్టుకొన్నట్లులను ఈ బెదరింపులు పోకిరివాండ్లచే జరుగుచున్నదేకాని నిజమైన బెంగాలిబాబుఅనువాడు లేదని యు హైదరాబాదు నగరరక్షకశాఖాధ్యక్షులవారి ప్రకటన తెల్పినది

తుపాకులు, రివాల్వర్లు రిజిష్టరిచేయించుకొనుటకు ఆఖరుగడువు

ప్రభుత్వ ప్రకటనశాఖ ద్వారా ఈక్రింది కమ్యూనిక్కు పంపబడినది —

ఇందుమూలమున ప్రజలకు తెలియజేయుట ఏమనగా మహుమ ప్రభువుగారు నిజాం ప్రభువుగారి ఆయుధశాసనమునందు చేయదలచబడిన సవరణ తమఅమోదమును తెలియపరచినారు. కావున అది ౧౦ సెప్టెంబరు ౧౩౪౪ ఫ నాటి సాధారణ జరీదా [సంపుటము ౭౭ సంచిక ౪౫]లో ప్రకటించబడినప్పటినుండి అమలుకువచ్చినది. ౧౩౪౪ ఫ యొక్క ఆయుధశాసనము క్రింద పోలీసువారలకు తెలియచేయబడని ఆయుధములు కొన్ని ప్రజలవశములో నున్నట్లు తెలియుచున్నది గనుక శాసనముయొక్క ౧౦ వ దఫా [చే] క్రింద అట్టిఆయుధముల నన్నింటని రిజిష్టరు చేయించుటకై ౩౦ రోజుల గడువు ఇవ్వబడుచున్నది. కావున ఆయుధముల జమానులు ఈ అవకాశమును పోగొట్టుకొనక స్థానిక పోలీసులకు తమవద్దనుండు ఆయుధములనుగూర్చి పైజెప్పబడిన సవరణము పైజెప్పిన తేదినాటి జరీదాలో ప్రకటింపబడినప్పటినుండి ౩౦ రోజులలో స్థానికపోలీసులకు తెలియపరచి వారలనుండి నిర్ణీతమైన ఫారముపై రసీదును పొందవలెను. ఆగడువు ముగిసినతర్వాత ఈక్రింది ఆయుధములలో ఏదేని రిజిస్టరు చేయించ కమిగిలియుండుచో వారలపై పైశాసనముయొక్క దఫా ౧౩ ప్రకారము ఫౌజ్దారి జాబితాచర్య గైకొనబడగలదు

ఎటువంటి ఆయుధముల విషయమై పోలీసువారలకు తెలియపరచవలెననగా –

౧ అన్నిరకముల బ్రీచు లోడింగ్ గన్నులు [తుపాకులు] మరియు రివాల్వర్లు,

౨ అన్నిరకముల మజల్‌లోడరు

శ్రీ నిజాంరాష్ట్ర ద్వితీయ ఆర్యవైశ్య సభ

వైశ్యసోదర సోదరీమణులారా!

హైదరాబాద్ నగరములోని ఆంధ్ర వైశ్య సోదరుల ద్వితీయసమావేశము రాబోవు అధిక భాద్రపద ౨౯౧౫ అమావాస్య మంగళవారం [౧౦ అబాన్ ౧౩౪౫ ఫ ౧౫ సెప్టెంబర్ ౧౯౩౫] నాడు సాయంత్రము ౫ ఘంటలవేళ అక్బర్‌బజారులోని శ్రీ విశ్వనాథం రాఘయ్యశ్రేష్ఠిగారి హాలునందు జరుగును

వైశ్యరత్నమును ధన సంపన్నులునగు శ్రీయుత రుద్రంగి నర్సింహులు కార్యదర్శికన్యకాపరమేశ్వరి దేవాలయము గారు ఈసభ కగ్రాసనత వహింప నంగీకరించియున్నారు. నగరవైశ్యుల విద్యావైజ్ఞానికాభివృద్ధినిగ రించి యుపన్యాసములు చేయబడును

వైశ్యసోదర సోదరీమణులును వారి శ్రేయాభిలాషులగు ఇతరప్రముఖులును సకాలమునకు దయచేయ ప్రార్థన

స్త్రీలకు ప్రత్యేకస్థల మేర్పడియుండును

ఇట్లు విధేయులు

నాగోల్ వెంకటకృష్ణారావు వకీలు

చెన్నూరు నివాసి

విశ్వనాథం బాలయ్య శ్రేష్ఠి కట్టెలవర్తకులు

కల్వకుర్తి కుశ్వేరయ్యగుప్త



దాసీపుత్రునకు ఎంతభాగము హక్కు

జూడిషల్ కమిటీ తీర్పు

న్యాయమూర్తులు (కే. జే) రాజాబహాదురు రాఘవరావు; నవాబ్ నిజామ్ యార్జంగు బహాదరు; నవాబ్ హుసేన్ యార్జంగు బహాదరు.

విషయములు

ఇనిగాల వేంకటరామనర్సయ్యగారు వరంగల్లు జిల్లాలోని ఆత్మకూరు గ్రామనివాసులు. గొప్ప దేశముఖులు. ఆస్తిపరులు. వీరికి ౨౦ గ్రామముల దేశముఖి, వరంగల్లు, పాఖాల, పర్గణాల బాలాకొలలోకలిగియుండెను. ఇవి గాక పట్టాభూములు, ఇండ్లు, ఇనాముల, మఖ్తాలు వతనులు చేరియుండెను. వీరి ౧౩౨౧ ఫసలీలో చనిపోయిరి.

వీరితరువాత వేంకట ధర్మారావు అనువారు చనిపోయిన వేంకటరామనర్సయ్యగారి యొక్క ఆస్తిపైన స్వాధీనము పొందియుండెను. ఈ విరాసతు వ్యవహారములో ఇనిగాల బాబురెడ్డి అనువారు తాను వేంకటరామనర్సయ్యగారి స్వంతపుత్రుడనని రుజూ ఆయెను. మాలు ఇలాకాలో విచారణజరిగినమీద ఈ బాబురెడ్డి అనువారిని దీవానీ అదాలతులో ఇస్తికరారు హక్కు డిక్రీపొందిరావలసినదని మాలునుంచి హుకుము అయినది.

దీనిపైన బాబురెడ్డిగారు సదరు అదాలతు వరంగల్లులో నాజాకీలో ౨ బహమన్ ౧౩౨౭ ఫసలినాడు, ఇస్తికరారుహక్కు, దర్మారావు గారి దత్తతరద్దు చేయుట, ఆస్తి స్వాధీనపరచుట మున్నగునవి కోరుచు ౭ లక్షల ౬౮ వేలపైచిల్లర విలువగల దావాదాఖలుచేసిరి. ఈ దావాలో వాది, తాను వెంకటరామనర్సయ్యగారి పుత్రుడననియు, వేంకటధర్మారావుగారు దత్తపుత్రుడుగానుండుటకు అర్హత లేనివాడనియు, ఈదత్తత అశాస్త్రీయమనియు వాదించిరి.

ప్రతివాదిపక్షమున బాబురెడ్డిగారి తల్లి వేంకటరామనర్సయ్యగారి భార్య కాదని జవాబు చెప్పబడినది.

వాదిపక్షమున తనతల్లి వివాహవిధులు సక్రమముగా నెరవేరకపోయినను, వేంకటరామనర్సయ్యగారు కొలసువ శూద్రుడుకనుక తాను దాసీపుత్రుడుగా ఎంచబడినప్పటికిని తనకు ఆస్తిలో ధర్మశాస్త్రప్రకారము హక్కుకలదని వాదించెను.

ఈవిషయమున ఉభయపక్షముల సాక్ష్యము తీసికొనబడినతరువాత ౧౬ ఆర్దిబెహస్తు ౧౩౩౯ ఫ. నాడు వేంకట రామనర్సయ్యగారి ఆస్తిలో వాదికి నాల్గవభాగము ఇయ్యవలయునని తీర్పు చెప్పి డిక్రీ ఇయ్యబడినది.

వేంకట ధర్మారావుగారు హైకోర్టులో ౧౩౩౯ ఫసలీలో మురాఫా చేసిరి. హైకోర్టు న్యాయమూర్తులు వారిని దాసీపుత్రునిగా వంగీకరించక దావాకొట్టివేసిరి. (౧౩౪౨ ఫ.)

హైకోర్టుతీర్పుపైన, వాది జూడిషల్ కమిటీలో ౧౩౪౩ ఫ.లో మురాఫాచేసెను. జూడిషలు కమిటీ న్యాయమూర్తులు వాదిపక్షమున అభిప్రాయమిచ్చి ము.ఘు.స. ప్రభువుగారి సన్నిధికి తమనిజ ఫ్తురల పంపుకొనగా, శ్రీ ప్రభువుగారు ౨ మెహరు ౧౩౪౫ ఫ. తారీఖుగల ఫర్మానుద్వారా ఈక్రిందివిధముగా తీర్పు ప్రసాదించిరి:—

వాదియగు ఇనిగాల బాబురెడ్డి, ఆత్మకూరు నివాసియగు వేంకటరామనర్సయ్య యొక్క "దాసీపుత్రుడు కనుక బాబురెడ్డికి వేంకటరామనర్సయ్యయొక్క యావదాస్తిలో నాల్గవభాగము స్వాధీనము చేయబడుచున్నది. అభ్యంతరముల్లాని ఆగు ఆస్తివిషయములో నాల్గవ భాగమునకు బాబురెడ్డికి అనుకూలముగా ఇస్తికరారు హక్కు చేయబడుచున్నది. ఈవిషయమున మాలుశాఖ

జాగీర్‌లో హత్యాభియోగము

[హైకోర్టులో విచారణ]

హైదరాబాదు పెహరంగ్.

నవాబు సాలారుజంగు గారి ఎస్టేటులో ఈగిఅను గ్రామమున మంచిపలుకుబడిగలిగి అచటిదేశాయి వరియు మాలిపటేలు అగు లింగ్యానాయకుడు ఆపస్వరాజు అనువారు ప్రజలను హింసించుటలో అలవాటుపడినవారు. ఆదేశ్యభావముచే ఒకరోజు గ్రామములోని ఇండ్లనుండటి అనుగులను తన నాగళ్లతో దున్నగొట్టించిరి. నిన్నపక్షములోనివాడగు మహాదేవు అనునతడు తన అరుగును దున్నగొట్టుటలో అడ్డగించెను. ఈకోపముచే ఒక నాటిరాత్రియందు దేశాయిగారి పక్షమువారు మహాదేవును చంప నాలోచన చేసుకొనిరి. ౧౩౪౭ అ.ఫ.రోజు మహాదేవు బంధువులలో నొకరు మరణించినందున ఆబంధువు ఇంటిలో ఉండెను. సాయంత్రం ౫ లేక ౬ గంటలవేళ కాచుకొనియున్నవారు పిలుపుగని మహాదేవు సన్నిధికివెళ్లి సింగన్న గౌడు అనువాడు బసప్ప అనువానికి కన్నుసన్నచేయుచు, కొట్టుమనెను. వెంటనే బసప్ప మహాదేవు ఎదురుగానున్న కత్తితో పొడిచెను. తక్కినవారలు లాఠీలతో బాదిరి. మహాదేవు స్మృతితప్పపడిపోవ ఇతరులు యింటికి చేర్చిరి. కొద్దికాలములో నేమరణించెను. ఇద్దరు నేరస్థులు పట్టుబడిరి. పలువురు పలాయనమైరి. పట్టుబడిన ఉమ్మనబసప్ప మరియు కిష్టయ్య అనువారలను నవాబు సాలారుజంగు బహద్దరుగారి ఎస్టేటు సెషన్ న్యాయస్థానములో శిక్ష విధింపబడెను. తక్కిన పలాయనమైననేరస్థులను పట్టి శిక్షవేయించగలమని ప్రకటనచేయగా గ్రామము చేరికొనిరి. వారిని వెంటనే స్వాధీనము చేసుకొని, రిమాండు జైలులో ఉంచిరి. వీరలను మొదటి మెజిస్ట్రేటుగారు సెషన్ కమార్పు "నరహత్య" అనే నేరముక్రింద శిక్షించుటకై తీర్పు వ్రాసిరి. నేరస్థులు హైకోర్టులో మురాఫా చేయగా, నవాబు జీవన్‌యార్ జంగు బహద్దరు మరియు నవాబు గాజీయారుజంగు బహద్దరు గారు మురాఫా మంజూరుచేయుచు నేరస్థులను వదలిరి.

చెరువు నిర్మాణములు

నిజామాబాదు మసాయిచెఱువను నిర్మించుటకై రు. ౯౧౬౧లు ప్రభుత్వమువారు అనుమతిచేసినట్లు తెలియుచున్నది.

వరంగల్లు జిల్లాలోచేరిన కమలాపురమను గ్రామములోని పెద్దచెఱువును పునరుద్ధరించుటకుగాను రు. ౭౩౧౫లు అనుమతించినట్లు తెలియుచున్నది.

నుండి అమలుజరుపబడవచ్చును ప్రతిసాద్గీకిని, వ్యవహారములో కలిగిన గెలుపు మేరవరకు ఖర్చులయిప్పించవలెను. బాకీ ప్రకారము కోష్టుఫీజు పాక్షికుంచి వసూలు చేసికొనవలయును.

[ఈతీర్పు కొన్ని కారణములవలన ముఖ్యమైనది. దేశంలో దాసీపుత్రునకు భాగమిప్పించిన మొకద్దమాలు అదాలతునుంచి తీర్మానమైనవి. ఇదివరకులేవు. దాసీపుత్రునకు ఎన్నవభాగము పిత్రార్జితము ఆస్తిలో దొరకవలయునను విషయమున బ్రిటిషు ఇండియాలోని హైకోర్టులలో అభిప్రాయభేదములుండెను. మనరాష్ట్రములో నీవిషయమున స్పష్టపడినది. అనగా వేంకటరామనర్సయ్యకు దత్తకుమారుడు ధర్మారావుఉన్నాడు కనుక దాసీపుత్రునకు స్వంతకుమారుడైతే ఎంతభాగము దొరకియుండునో దానిలో సగము ఇప్పించినారు. బాబురెడ్డిగారు దాసీపుత్రుడుగాక ఔరసపుత్రుడై యుండినచో సగము దొరకియుండునని భావించి దానిలో సగము అనగా నాల్గవభాగము యిప్పించబడినది.]

బజారు ధరలు

దడువైరామనగారు

(హైద్రాబాదు ఉస్మానుగంజు)

ధాతనామ సం॥ అధిక భాద్రపద బ॥ మంగళవారము.

		పల్లా ౧కి రు. అ. ప
బళాశి గోధుమలు	,,	౧౬-౧౭
గోధుమలు జైలాల్య మొ॥	,,	౧౬-౧౬౪
బియ్యముచోడ్డువి క్రొ॥ మొ॥	,,	౧౨౪-౧౩
,, సానకురాంలు క్రొత్తవి	,,	౧౮-౧౯
,, సానకరాంలు పాతవి	,,	౧౬-౧౬౧
,, కొళిపిచోడీలు	,,	౧౬-౧౭
,, క్రిచిసాంబారులు క్రొత్తవి	,,	౧౯౪-౧౬
,, రామసాగరాలు క్రొత్తవి	,,	౧౩౫-౧౮
,, డిటో పా॥	,,	౧౮౧-౧౮౪
,, పవోడీలు	,,	౨౯-౨౯
,, అపుర్ సర్ సన్న బియ్యం	,,	౩౯-౮౦
,, మోతిమారు బియ్యం	,,	౩౬-౩౭
కంములు పెద్దవి	,,	౯౫-౧౦
కందిపప్పు పెద్దది	,,	౧౮-౧౮౧
పచ్చపెసలు	,,	౧౦-౧౦౧
పచ్చపెసరపప్పు	,,	౧౯౫-౧౬
నల్లపెసలు	,	౭౧-౭౪
మినుములు	,,	౯౧-౯౪
మినప పప్పు	,,	౧౯-౧౯౧
ఉలవలు	,,	౭౫-౭౫
జొన్నలు	,,	౧౦౪-౧౧
శిశి సెనగలు	,,	౧౨౪-౧౩
సెనగలు క్రొత్తవి	,,	౧౧౫-౧౨
వుప్పు	,,	౧౨౧-౧౨౨
కవుడు	,,	౨౪-౩
పత్తిగింజలు	,,	౬-౭
అలచందలు	,,	౧౦-౧౦౧
అనుములు	,,	౯౪-౯౫
బటానాలు	,,	౭౪-౯
తెల్లనువ్వులు	,,	౨౨-౨౩
బెల్లము	,,	౧౦-౧౧
ఎఱ్ఱ చక్కెర	,,	౧౮-౧౯
తెల్ల చక్కెర	,,	౧౨-౧౨౧
వేరుసెనగ గింజలు చిన్నవి	,,	౨౦-౨౧
పసుపు	,,	౧౧-౧౨
మిరప కాయలు	,,	౨౦-౩౦
చింతపండు క్రొ॥ మొ॥	,,	౨౦-౨౨
అల్లం	12 సేర్లకు మొదలు	౯-౯౧
నెయ్యి	40 సేర్లకు	౮౦-౮౯
వుల్లిగడ్డ	పల్లా 1కి	౭-౧౭
యెల్లిగడ్డ	12 సే॥	3-3౧
వేరుసెనగనూనె		౪౬-౮౪
చింతపండు పాతది	పల్లా ౧కి	౧౧-౧౮
నువుమలు		౧౧-౧౧౨
కడ్డినువ్వులు		౧౯-౧౬
తెవలు	పల్లా ౧కి	౭-౮౧
లంకలు	,,	౯౨-౯౧
లంక పప్పు	,,	౧౧-౧౧౧
లంకపిండి	,,	౧౨-౧౨౧
ధనియాలు	మ౧కి శేర౧౬	౧౪-౧౪౨
మెంతులు మం॥		౨౪-౨౪౨
నాంపు	శే॥ ౮౦	౧౦-౧౧
ఆముదాలు	,,	౧౮౪-౧౯
కొబ్బరలు తెల్లవి	,,	
కుసుమలు	,,	౯౫-౧౦౧
వోము	,,	౧౪-౧౪౨
నవాలు	,,	౨౬-౨౪
వెండి	౧౦౦ తు॥	౯౭-౯౭౫
బంగారము	తు౧కి	౮౧-౮౧౪
సవరను	,,	౨౬౧

ఉస్మానాబాదు డివిజన్‌లోని జిల్లాలకు బీదరు మరియు పలుకు జిల్లాలకు దౌరావెళ్లిన సుంకపుశాఖ ఉపాధ్యక్షుల (నాయబునాజం) గు శ్రీయుత రంగారెడ్డిగారు ౧౯ మెహరు ౧౩౪౯ ఫ. నగరమునకు విచ్చేసిరి.

మోటార్ బండ్ల క్రొత్త రిజిస్ట్రేషను

డ్రైవర్లకు క్రొత్త లైసెన్సులు

ప్రభుత్వ ప్రకటన

ఈ క్రింది ప్రభుత్వ ప్రకటన, ప్రకటన శాఖ ద్వారా పంపబడినది

మోటారు బండ్లను గూర్చిన క్రొత్త నిబంధనలు ౧-౧-౧౯౩౯ నుండి ప్రవేశపెట్టబడుచున్నవి. మోటార్లుగల ప్రజలకు ఈ నిబంధనలవల్ల ఆవసరములగు రెండు ముఖ్య కర్తవ్యములేమనగా ౧. మొదట మోటారుబండ్లన్నియు క్రొత్త నిబంధనల ప్రకారము మరల రిజిస్టరు చేయించవలెను. ౨. వాటి డ్రైవర్లు క్రొత్త నిబంధనల ననుసరించి క్రొత్తగా డ్రైవర్ల లైసెన్సులను పొందవలెను

క్రొత్త నిబంధనల ప్రకారము రిజిస్ట్రేషను చేయించుకొను పద్ధతియొక్కయు డ్రైవింగు లైసెన్సులను పొందు పద్ధతి యొక్కయు వివరములు ఈ క్రింద ప్రకటింపబడుచున్నవి ప్రత్యేకముగ మోటారు లారీల యొక్కయు, కిరాయి మోటారుబండ్లయొక్కయు యజమానులకు సంబంధించిన కొన్ని విషయములను గూర్చియు ఈ క్రింద వివరములు తెల్పబడుచున్నవి

తిరిగి రిజిస్టరు చేయించుట

రిజిస్ట్రేషను పొందుటకై, బండ్ల యజమానులు నగరములోనైనచో నగరరక్షక శాఖాధికారిగారి కార్యాలయములోను, జిల్లాలలోనైనచో జిల్లాపోలీసు మొహతెమీంగారి కార్యాలయములోను రిజిస్టరుచేయు అధికారముగల అధికారికి దరఖాస్తు పెట్టుకొనవలెను దానిపై యజమానులకు (సి) అను ఫారం (పత్రము) ఒకటి [అనగా రిజిస్ట్రేషనుకొరకు దరఖాస్తు ఫారం] ఇవ్వబడును. దానిని పూర్తిచేసిన తర్వాత రిజిస్ట్రేషను ఫీజు ఎంత ఇవ్వవలసియుండునో చెప్పెదరు. ఆ ఫీజును ఫవిలాపములోనుండు దివానిఖజానాలో చెల్లించి, చెల్లించిన మొత్తము ముట్టినట్లు ఖజానా అధికారినుండి చలాను రసీదుపొందవలెను. దానిని రిజిస్టరు చేయు అధికారికి చూపింపవలెను. అప్పుడు ఆ అధికారి క్రొత్త రిజిస్ట్రేషను సర్టిఫికేటును ఇచ్చును. మరల రిజిస్ట్రేషను కొరకు దరఖాస్తుపై, యజమానులు ప్రాత నిబంధనల క్రింద తమకున్న రిజిస్ట్రేషను సర్టిఫికేటులను తప్పక చూపించుట మంచిది. ప్రాత రిజిస్ట్రేషను సర్టిఫికేటు చూపకున్నచో మరల రిజిస్టరుచేయుటకు నిరాకరించుటగాని, యజమానిపై చర్యగైకొనుటగాని జరుగదు కాని, అట్లు చూపనందుచే మరల రిజిస్ట్రేషను పూర్తియగుటకు ఆలస్యము కావచ్చును.

మరల రిజిస్టరు చేయించుకొనుటకు కాలావధి

క్రొత్త రిజిస్ట్రేషను చేయించుకొనుటకై ఈ నిబంధనలను ప్రవేశపెట్టిన తేదినుండి ఒక నెల గడువు యజమానుల కీయబడుచున్నది క్రొత్త రిజిస్ట్రేషను ౩౦-౧-౧౩౪౮ ఫ. లోగా చేయించుకొనవలెను. కాబట్టి యజమానులకు సలహా ఇచ్చుట ఏమనగా, ఆ నెలలో ముందుగానే దరఖాస్తు పంపుకొనుటవల్ల కిటకిటపట్టుతో క్కడి తప్పిపోవును లేనిచో ఆఖరి దినములలో ఆలస్యము అసౌకర్యము కలుగగలదు

నంబర్ల ఏర్పాటు

ప్రాత నిబంధనల క్రింద మోటారుబండ్లకు ఏ అంకెలు, అక్షరములుగల బిళ్లలు ఇవ్వబడియుండెనో పూర్తియైనంతవరకు అవియే క్రొత్త నిబంధనల క్రింద ఆ మోటారుబండ్లకు ఇవ్వగలరు. అయితే, ఈ క్రొత్త రిజిస్ట్రేషనుకొరకు దరఖాస్తును మొదట అందిన ప్రాత నిబంధనల క్రింద రిజిస్టరు చేసిన అధికారికి ఇచ్చినగాని, అట్లు [illegible]

రిజిస్ట్రేషను [illegible]

[illegible] మోటారుబండి క్రొత్త నిబంధనల ప్రకారము [illegible]

జిస్ట్రేషను రికార్డు ఇవ్వబడును. దానిని విండ్ స్క్రీను పైగాని, లేక ప్రత్యేకముగా బండికి తగిలించేబడిన ఒకవిధానముపైగాని ఆ కార్డును అందరికిని బాగుగా కనబడునట్లు దానిని ఉంచినచో, ఆ మోటారు యజమానిపై మోటారు నిబంధనల నతిక్రమించినందుకై చర్య గైకొనబడుటకు అవకాశముండును

రిజిస్ట్రేషను సమాప్తి

క్రొత్త నిబంధనల ప్రకారము రిజిస్ట్రేషను చెల్లుకాలము ప్రతిసంవత్సరము ౩౦ ఆబానుతో తీరిపోవుచుండును. కాబట్టి మరల రాబోవు సంవత్సరములోకూడా ఆ మోటారుబండిని ఉపయోగించుకొనదలచినచో పైజెప్పిన తేదిలోగా రిజిస్ట్రేషను పునరుద్ధరణ పొందవలసియుండును.

రిజిస్ట్రేషను ఫీజు

వేరేబరువు ఏమియులేక ఒక్క మోటారు బరువుమాత్రమే ౧౪ టన్నులను మించియున్నచో అట్టి సొంత మోటారుబండికి రూ ౧౫లు ఫీజు సొంత మోటారుబండ్లు అనేకములు లెక్కకు క్రిందికేవచ్చును ఇట్లే ౧౪ టన్నులకంటె మించిన బరువుగల సొంత మోటారుబండ్లకు రిజిస్ట్రేషను ఫీజు రూ ౩౨ లుండును. కిరాయి మోటారు బండ్లకును, మోటారు లారీలకును, నిబంధనలలో చెప్పబడిన ఫీజుల లెక్కను చదివి తెలిసికొనవలెను

డ్రైవింగు లైసెన్సులు

క్రొత్త రిజిస్ట్రేషనుకు వలెనే, మోటారుబండ్ల డ్రైవర్లందరును రిజిస్టరుచేయు అధికారికి క్రొత్త నిబంధనల క్రింద క్రొత్తగా (డ్రైవింగ్ లైసెన్సు నిమిత్తము) పెట్టవలసిన దరఖాస్తు పెట్టుకొనవలెను ప్రతివాడును "A" [ఏ] అను గుర్తుగల ఫారము (పత్రము) లో అడుగబడియుండు విషయముల కు సమాధానములను పూర్తిగా వ్రాయవలెను తర్వాత అవసరమైన ఫీజును దివాని ఖజానాలో చెల్లించి ఖజానా అధికారి ఇచ్చు చలానును రిజిస్టరుచేయు అధికారికిచ్చినచో, అతడు "B" [బి] అను గుర్తుగల ఫారములో డ్రైవింగు లైసెన్సును ఇచ్చును. క్రొత్త లైసెన్సు కొరకు దరఖాస్తు పెట్టునపుడు దానితోకూడా ప్రాతనిబంధనల క్రింద పొందబడిన లైసెన్సును చూపించవలెను కాని అట్లు చూపించనందుచే క్రొత్త లైసెన్సు ఇవ్వకపోవుటగాని, చూపించనివానిపై చర్యగైకొనుటగాని జరుగదు అయినను దానివలన ఆలస్యము సంభవించవచ్చును

దరఖాస్తులకు ఆఖరు తేది

ప్రాతనిబంధనల ప్రకారము ఇవ్వబడినట్టియు ౩౦-౧౨-౧౩౪౭ ఫ. నాడు అమలులో నున్నట్టియు డ్రైవింగు లైసెన్సులు చెల్లుకాలము ౨౯-౨-౪౮ ఫ వరకు హెచ్చింపబడుచున్నది. అట్టి డ్రైవింగు లైసెన్సులుగలవారు క్రొత్తవాటికై ఆ నెలలో దరఖాస్తులు పెట్టుకొని ఆ లైసెన్సులను ౨౯-౨-౧౩౪౮ ఫ. లోగా పొందవలెను.

ప్రాతనిబంధనల క్రింద పొందబడిన డ్రైవింగు లైసెన్సు చెల్లనిదైయున్నచో అట్టి లైసెన్సుగలవారలు డ్రైవింగుచేయుటకు కోరికగలవారైయున్నట్లయిన, క్రొత్త నిబంధనలు ప్రవేశపెట్టబడినవెంటనే క్రొత్త డ్రైవింగు లైసెన్సు కొఱకై దరఖాస్తు పెట్టవలెను.

ఫీజు

ప్రాతనిబంధనల క్రింద ఇవ్వబడి చెల్లుబడి కాదగు లైసెన్సులు గలవారలు చెప్పబడిన గడువులోగా దరఖాస్తు పెట్టినచో వారికి ప్రాత లైసెన్సును క్రొత్త నిబంధనల క్రింద ఆమోదించుటకు వలయునంత ఫీజు కట్టిన చాలును, వారలకు క్రొత్త నిబంధనల క్రింద లైసెన్సు ఇవ్వబడును. దరఖాస్తుదారులు డ్రైవింగు లైసెన్సు ఇచ్చుటకు చెల్లించవలసియుండు సాధారణమైన ఫీజును పూర్తిగా చెల్లించినచో లైసెన్సు పొందగలరు.

డ్రైవింగు లైసెన్సు చెల్లుబడి తీరుకాలము

క్రొత్త డ్రైవింగు లైసెన్సు చెల్లుబడి ఇవ్వబడిన ౧౨ నెలలలోగా తీరును అప్పుడు మరల రిజిస్టరు చేయించుకొనుటకై దరఖాస్తు పెట్టుకొనవలెను

కిరాయి మోటారుబండ్లయొక్కయు మోటారు లారీలయొక్కయు యజమానులు

(౧) నిబంధనలు అమలులోనికివచ్చిన తేదినుండి, ౧౧ వ నిబంధనలో చెప్పబడిన పూర్తి రిజిస్ట్రేషను ఫీజు వసూలు చేయబడును

(౨) గవర్నమెంటు ఫిరంగులకు సంబంధించిన ౨౮వ నిబంధనయు మూడవపార్టీ బీమా సంబంధించిన ౫౫ [౬౦] వ నిబంధనయు ౧-౧-౧౩౪౮ ఫ వరకు అమలుపరచబడవు. యజమానులు ఈమధ్యకాలములో తగు ఏర్పాట్లను చేయవలసియుండును.

(౩) ౧౦౯వ నిబంధన ప్రకారము నగరములో ప్రతి మోటారు బస్సులోను ఒకటి వ్రాసియుండవలెను. అట్లు చేయుటకై నిబంధనలు అమలులోనికివచ్చిన తేదినుండి మూడు నెలల గడువు యజమానులకీయబడుచున్నది.

(౪) ౩౭వ నిబంధనలో చెప్పబడినదానిని ప్రత్యేకముగ గమనించవలెను. కాబట్టి ఇవ్వబడిన మోటారు డ్రైవర్లును, వారల కండక్టరులును స్పెషల్ డ్రైవింగు లైసెన్సును పొందుటకు ముందుగా వైద్యపరీక్షలోను, డ్రైవింగు టెస్టులోను నెగ్గవలసియుండును.

(౫) మోటారుబండ్లను అద్దెకిచ్చుటకుముందును, బాడుగకుకొని నడిపించుటకుముందును పోలీసువారల అనుమతి పొందవలసియుండునన్నది దాని వానికి సంబంధించినట్టియు, కొన్ని రోడ్లను నైజాం రైల్వేవారి బండ్లకు వదలిపెట్టుటను సంబంధించినట్టియు ౫౧ వ నిబంధనను జాగ్రత్తగా గమనించవలెను. మోటారుబండ్ల యజమానులు క్రొత్త బండ్లను తెప్పించుకొనుటకుముందే, తాము ఏరోడ్లపై బండ్లను నడిపించదలచుకున్నారో ఆరోడ్లలో నడిపించుటకు అనుమతి ఇవ్వబడునది లేనిది అధికారుల నడిగి కనుగొనుటవల్ల వృథా ఖర్చు తప్పును

"తనమాల్యభాషాజ్ఞానము లే
నిభారతీయుని
ఏమనవలెను?
అతనిని భారతీయుడని
చెప్పదగునా?"

గోలకొండపత్రిక

GOLKONDA PATRIKA

HYDERABAD-DECCAN

The First Telugu Bi-Weekly in Andhra Desa and the only Telugu Newspaper for H.E.H. The Nizam's Dominions.

వర్తకులకు

నిజాంరాష్ట్రపు ఎనిమిది జిల్లాలలోని ఆంధ్రుల లో వ్యాపారికవృద్ధికి సాధనము? గోలకొండ పత్రికలో ప్రకటనము

Vol. 11. | Thursday 10—9—1936 | No. 36

హరిజనులసంఖ్యా పరిగణనము

వ్యాసకర్త:

యస్. ఆర్. వెంకటరామన్‌గారు

౧౯౩౧లో భారతదేశ జనసంఖ్యా పరిగణనము చేసిన, డాక్టర్ హటన్‌గారు జనసంఖ్యా వివరములన్నిటి చాలదీర్ఘముగ పరిశోధించినవారు. వారు భారతదేశములో అంటరానివారలు ౫ కోట్లకంటె కొంచెము ఎక్కువగానుందురని తేల్చియున్నారు. దీనిని ఖండించుట ఎవరికిని సాధ్యముకాదని ధైర్యముతో చెప్పవచ్చును. భారతదేశములోని వివిధరాష్ట్రములలోను, సంస్థానములలోను ఎంతమంది హరిజనులుగలరో ఈక్రింద మేము ప్రకటించుచున్నాము.

రాష్ట్రములు	హరిజనులసంఖ్య
అజ్మీరు మరియు మెర్వారా	౮౬౭౧౬
అస్సాం	౧౮౨౯౦౦౯
బెంగాలు (రిఫారంస్ ఆఫీసర్ లెక్కప్రకారము౯౧౨౫౬౨౫)	౬౮౯౯౮౦౯.
బీహారు, ఒరిస్సాలు	౫౮౪౪౩౯౩
బొంబాయి, మరియు సింధు	౧౮౫౦౪౨౪
మధ్యరాష్ట్రములు మరియు బరారు	౨౮౧౮౩౪౬
కూర్గు	౨౪౮౦౩
ఢిల్లీ	౭౨౮౮౩
మదరాసు రాజధాని	౭౨౩౪౧౦౪
పంజాబు	౧౨౭౯౪౫౯
సంయుక్తరాష్ట్ర (బామార్గుమాత్రమే ౬౨ లక్షలు)	౧౧౩౮౨౨౩౧.
సంస్థానములు	హరిజనసంఖ్య
బరోడా	౨౦౩౦౪౩
బీహారు, ఒరిస్సాలలో సంస్థానములు	౬౩౧౮౬౪
బొంబాయిరాష్ట్రపు సంస్థానములు	౩౪౮౫౭౪
మధ్యహిందూదేశ సంస్థానములు	౭౯౭౯౦౨
మధ్యరాష్ట్ర సంస్థానము	౨౫౨౭౩౨
గ్వాలియర్ సంస్థానము	౬౭౮౧౦౯
హైద్రాబాదు సంస్థానము	౨౪౭౩౨౩౦
జమ్మూ మరియు కాశ్మీరసంస్థానము	౧౭౦౯౨౮
కొచ్చినుసంస్థానము (తియాలు, లేక ఇఝువాలు ౨౫ లక్షలమంది ఇందు చేర్చబడలేదు)	౧౨౫౩౩౯.
తిరువాన్కూరు సంస్థానము [తియాలు చేరి]	౧౩౬౯౭౩౫.
మైసూరు సంస్థానము	౧౦౦౦౩౨౬
పంజాబు సంస్థానములు	౪౮౭౩౪౬
రాజపుత్రస్థానపు సంస్థానములు	౧౫౬౫౪౦౯.
సంయుక్తరాష్ట్రపు సంస్థానములు	౨౦౮౮౬౪.
పశ్చిమ భారతసంస్థానముల ఏజన్సీ [కథియవాడమరియుఇతరప్రదేశముల సంస్థానములు	౩౧౮౨౨౦.
రాష్ట్రములకును సంస్థానములకును మొత్తము	౫౦౦౮౯౫౭.
ఇతరసంస్థానములు, మరియు చిన్నరాష్ట్రములు	౧౧౧౮౧౨.
మొత్తము	౫౦౧౯౫౭౭౦

నిమ్నజాతుల వారందరు (Defressed Classes) అస్పృశ్యులుకారని చెప్పుదురు. అయితే అస్పృశ్యుడనగా నెవడు? అస్పృశ్యతా లక్షణములు, ఆయాకాలదేశములలో ఆయారాష్ట్రములలో సనాతన పరాయణుల మూఢవిశ్వాసములనుబట్టి విపరీతముగ మారుచుండును. భారతదేశములో అందరికిని సమ్మతమైన అస్పృశ్యతాలక్షణము నిర్ణీతముకాక ఉన్నంతకాలము. మనము వ్యవహారముల కన్నింటికిని ౧౯౩౦లో సైమన్ నివేదికలోను, ౧౯౩౧లో జనపరిగణన నివేదికలోను చెప్పబడిన లక్షణమును అంగీకరించకతప్పదు. జనపరిగణననివేదిక అస్పృశ్యతను నిర్ధారణచేయుటకు ౯ ప్రశ్నలను సూచించినది.

డాక్టర్. కుర్తుకోటిశంకరాచార్యులవారు

[వీరు హరిజనోద్ధరణమందు శ్రద్ధవహించుచున్న పీఠాధిపతులు]

౧. నిర్ధారణీయమగు వర్గములో లేక తెగలో చేరినవారికి పరిశుద్ధులగు బ్రాహ్మణులువర్ణించగలరా [పెండ్లిండ్లలోను, కర్మాంతరములలోను?]

౨. నిర్ధారణీయమగు వర్గములో లేక తెగలో చేరినవారలకు మంగళ్లు, నీళ్లుమోయువారు, దర్జీవారలు మున్నగు సవర్ణహిందువులను వర్ణనచేయగలవారలు వర్ణించగలరా?

౩. నిర్ధారణీయమగు వర్గములో చేరినవారితో సంపర్కముచేతగాని లేక సామీప్యమువల్లగాని ఉన్నతజాతి హిందువుమైలపడునా?

౪. నిర్ధారణీయమగు వర్గము లేక తెగలో చేరినవారినుండి సవర్ణహిందువునీటిని [ఆహారముకాదు] గ్రహించవచ్చునా?

౫. నిర్ధారణీయమగు వర్గముగాని వర్గముగాని ప్రజలందరు సమానముగ ఉపయోగించుకొనుటకు హక్కుగల రోడ్లును, బావులను, లేక బళ్లను ఉపయోగించుకొనుటకు హక్కు లేదా?

౬. నిర్ధారణీయమగు వర్గముగాని తెగగాని హిందూదేవాలయములను ఉపయోగించుకొనవీలులేదా?

౭ సాధారణమైన సాంఘికసంబంధములలో నిర్ధారణీయమగు వర్గములేక తెగలోనివిద్యావంతుడు అంతవిద్యగల అగ్రవర్ణులచే సమానముగ గౌరవించబడునా?

౮. నిర్ధారణీయమగు వర్గముగాని తెగగాని తనఅజ్ఞానము, అవిద్య, దారిద్ర్యము—వీటివలన మాత్రమేహీనమైనదా? ఈలోపము లేనిచో దానికెట్టి సాంఘికహీనతయు ఉండకుండెడిదా?

౯. ఆవర్గములేక తెగయొక్క హీనతఆది అవలంబించు వృత్తినిబట్టివచ్చినదా? అవృత్తిలేనిచో ఎట్టిసాంఘికలోపమును ఉండకుండెడిదా?

ఈ ౯ విషయములలేక వీటిలోకొన్ని విధములలో ఒక్కటే వివిధమున మాత్రమేగాక పరిశీలించినచో "హీనజాతుల" లెక్కలోనికి వచ్చువారలనేకులుందురు. హీనజాతులవారును అంటరాని హిందువులును. అనుభవించు ఇబ్బందులు అనేకములు అంతకంటె తలవంపులుకలిగించు ఇబ్బందులుండబోవు. వాటిలోకొన్ని మనుష్యులకుతగినవేకావు. ఈఇబ్బందులు "హరిజన్" పత్రికాపాఠకులకు తెలిసినవే. అందువలన అసంఖ్యాకము లైనవాటినన్నింటిని ఇక్కడ చేర్కొనజాలము.

నిజాం రాష్ట్రమునకు నిర్బంధోచిత ప్రాథమిక విద్యా శాసనము

వామన్‌నాయకుగారును,
అక్బర్ అలీఖాన్‌గారును

ప్రతిపాదించుచున్న చిత్తు శాసనములు

శ్రీయుత వామన్‌నాయక్‌గారు హైదరాబాదు శాసనసభాసభ్యులుగదా వారు ఈనిజాంరాష్ట్రములో నిర్బంధ ప్రాథమికవిద్యను ప్రవేశపెట్టించుటకై ఒకశాసనము చేయించదలచి, దానిచిత్తును శాసనసభాశాఖ కార్యాలయమునకు పంపినారు. ఈచిత్తుశాసనముచాల దీర్ఘమై ౩౪ దఫాలు కలిగియున్నది.

ఈచట్టముయొక్క ఉపోద్ఘాతములో చిత్తుచట్టముయొక్క ఉద్దేశ్యములును కారణములును దీర్ఘముగ ప్రస్తరించబడినవి.

మ.ఘ.వనిజాం ప్రభువుగారికి తమప్రజలక్షేమముపట్ల శ్రద్ధఎక్కువ. ఇందుకు ఈరాష్ట్రములో ప్రాథమికవిద్యను ఉచితముగ నేర్పవలెనను ప్రభువుగారి ఫర్మానే ప్రబలనిదర్శనము. కాని ఈఫర్మానుయొక్క ఉద్దేశ్యము ఆచరణలో చెప్పుకొనదగినంత నెరవేరలేదు. ప్రాథమికవిద్య నేర్చుకొనువారిసంఖ్యను హెచ్చించనిదానికి, ప్రాథమిక విద్యావిధానమును శ్రేష్ఠతరదశకు తేనిదానికి, ఆవిధానమును కేవలముగ ఉచితముమాత్రము చేసి ప్రయోజనములేదు. జనసామాన్యము దారిద్ర్యములోనున్నది. వారలలో అనేకులు వ్యవసాయకులు. సాధారణపరిస్థితులలో బడిలోచదువుచుండదగిన బాలులు పనులకై పొలములలో నుంటున్నారు. ఇందుచే ప్రాథమికవిద్యను ఉచితముగ నిప్పించుచున్నను వారలు నేర్చుకొనరు. కాబట్టి జన సామాన్యమునకు ఉచిత ప్రారంభవిద్యవలన లాభము కలుగవలసినచో నిర్బంధము ముఖ్యము. ఇట్లు ప్రాథమికవిద్యను నిర్బంధము చేసిన దేశముల యొక్క అనుభవముకూడ, నిర్బంధము చేసిననే గాని లాభముండదని నిరూపించుచున్నది:

అవిద్యా వ్యాప్తి

భారతదేశములో గొప్పసంస్థానమగు హైదరాబాదు అన్నివిషయములలోను, తన వర్జాను ప్రాముఖ్యతనుబట్టి, అగ్రస్థానమున నుండవలసినది ఇప్పుడు బ్రిటిషుయిండియా రాష్ట్రములకంటెను ఇతర సంస్థానములకంటెను విద్యావిధాన విషయములో వెనుకబడియున్నది. ఈ సంస్థానములోని అపరిమితమైన అవిద్యనుచూచినచో ఎవడుగాని ఆందోళన చెందవలసినదే. కాబట్టి సంస్థానప్రభుత్వమువారు మ. ఘ. వ. నిజాం ప్రభువుగారి రజతోత్సవసమయమునుసు నిర్బంధోచిత ప్రారంభ విద్యావిధాన శాసనమును చేసి చిరస్మరణీయము గావించవలసి యున్నది.

క్రమ క్రమవ్యాప్తి

ఈ చిత్తుచట్టమునందు తక్షణమే రాష్ట్రమంతటను బళ్లను ఏర్పరచవలసిన పనిలేకుండ, క్రమక్రమముగ ప్రాథమిక విద్యావిధానమును వ్యాపించుఏర్పాటు సూచింపబడినది. ఈ చట్టము ప్రకారము మొదట ఏప్రదేశమునకైతే ఈ నిర్బంధ ప్రాథమిక విద్యావిధానము అమలుచరలపెట్టబడినదో ఆప్రదేశము నోటిసైచే బడును, అనగా అట్లుఅక్కడ ఈవిధానము ఫలానా తేదినుంచి అమలుకురాగలదని ప్రకటించబడును. పిమ్మట విద్యాశాఖవారు పెట్టు షరతులు నెరవేరినతర్వాత అక్కడ ఈవిధానము ప్రవేశపెట్టబడును. ౬ ఏండ్లు మొదలుకొని ౧౧ ఏండ్లవరకు వయస్సుగల బాల బాలికలందరును ఈవిధానమువలన బడులకు పోవలసి యుండును. కాని ప్రభుత్వమువారు ఏదేనియొక తెగలోని బాలబాలికలకు ఈవిధానము నిర్బంధముగ వర్తించకుండ ఆజ్ఞాపించవచ్చును. వ్యవసాయసంబంధములైన పనులుగల ఋతువులలో తమపిల్లలు పొలములపై పనులకుపోయి ఆ పనులచే సంపాదించి తెచ్చుదానిపై ఆధారపడవలసియుండు దరిద్రకుటుంబములకు ఈ శాసనమువల్ల నష్టముకలుగవచ్చును. అట్టికుటుంబములలోని పిల్లలకు ఈక్రొత్తవిధానము వ్యవసాయసంబంధములగు ఋతువులలో నిర్బంధముగ వర్తించకుండునట్లు ప్రభుత్వమువారు ఆజ్ఞాపించవచ్చును.

బడి సంఘములు

ఇతర రాష్ట్రములలోవలె ఈ రాష్ట్రములో ప్రాథమిక విద్యాభివృద్ధివిషయమై శ్రద్ధ వహించుటకు పురపాలక సంఘములు, జిల్లాబోర్డులు తాలూకా బోర్డులవంటి సంస్థలులేవందున, ఈ చట్టము సరిగా అమలుజరుగుటకై ప్రత్యేకముగ బడిసంఘములను ఏర్పాటుచేయవలసి యుండును. ఈసంఘములు వివిధప్రాంతములలో ప్రభుత్వముయొక్క సామాన్యాజ్ఞలలోబడి ప్రాథమిక విద్యావిధానమునకు సంబంధించిన అన్ని విషయములను పరిశీలించుచు నడుపుటకు అధి

[౨వ పేజీ చూడుడు]

Printed and Published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad. Editor K. Balakrishna Reddy